
GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 8-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# పదువుల్లో సతులు పవర్‌లో పతులు

- ఇళ్లకే పరిమితమవుతున్న మహిళా ప్రజాప్రతినిధులు.
- వారిస్థానాల్లో పెత్తనం చెలాయిస్తున్న భర్తలు.
- గ్రామ పంచాయతీ సర్పంచ్ మొదలు వార్డు మెంబెర్స్ వరకు ఇదే తంతు..
- విధినిర్వహణలో సమస్యలెదుర్కొంటున్న అధికారులు.

రాజకీయంగా మహిళలకు చేయూతనివ్వాలని,అవకాశాలు కలిపించాలని 50శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించినప్పటికీ ఆ లక్ష్యం కొన్నిచోట్ల పక్కదారిపడుతోంది.పదవుల్లో భార్యలున్నప్పటికీ భర్తలే స్థానిక సంస్థల పాలనలో పవర్ చూపిస్తున్నారు.దీంతో ప్రజాబలంతో గెలిచిన మహిల ప్రజా ప్రతినిధులు ఇంటికే పరిమితం అవుతుండగా భర్తలే సర్పంచ్‌లుగా,వార్డు సభ్యులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. చివరకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సైతం వారి చేతులమీదుగానే నడిపిస్తున్నారు.

8లో

# బతికుండగానే డెత్ సర్టిఫికెట్..చనిపోయాక రిజిస్ట్రేషన్.!

- అనాథ వృద్ధురాలి అసైడ్ భూమి కబ్జా..
- ఫోర్జరీ డెత్ సర్టిఫికెట్ తో రికార్డులు మాయం.
- తహసిల్దార్ నిర్లక్ష్యం రెవెన్యూ అధికారులపై అనుమానాలు..
- రాజకీయ అడ్డదండలతో కేసు తొక్కి పెట్టే యత్నం..
- వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నావంద్గి గ్రామంలో ఈ ఘటన.
- జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలంటున్నారు గ్రామస్తులు..

8లో

## శివరాంపల్లి వద్ద మినీ లారీ బోల్తా

రాజేంద్రనగర్ : హైదరాబాద్ శివారులో మినీ లారీ బోల్తా పడింది. శివరాంపల్లి వద్ద ఆరాంఘర్ నుంచి అత్తాపూర్ వైపు వెళు_తున్న ఓ మినీ లారీ టైరు పేలడంతో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డారు. బుధవారం ఉదయం ఆరాంఘర్ నుంచి ఇటుక లోడ్‌తో వెళ్తున్న మినీ లారీ శివరాంపల్లి వద్ద పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నంబర్ 289 వద్దకు రాగానే టైరు పేలి బోల్తా పడింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో వెనుకాల ఇతర వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లారీ బోల్తా పడటంతో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు రోడ్డుపై పడిన ఇటుకలను, జీహెచ్ఎంసీకి సంబంధించిన జేసీబీ సాయంతో రోడ్డుపై నుంచి తొలగించారు. లారీ బోల్తాపడి రోడ్డుకు అడ్డంగా ఉండటంతో కాసేపు ట్రాఫిక్ స్తంభించింది.

# కోవా అంటే ఖార్జనికి దగ్గరగా లక్ష్మ అంటే అభివృద్ధికి వరాల అమ్మగా

**ఆసిఫాబాద్:** ఒకేపార్టీని నమ్ముకుని ప్రజల మన్నలనలు పొందుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, జిల్లా కు ఎమ్మెల్యే అయిన సామాన్యులకు కష్టనష్టాల్లో నిరంతరం తోడుండే దేవత అంటారు ఆమెను జనులందరూ.. ఆమె పేరు కోవలక్ష్మ ఎమ్మెల్యే మేడం అంటే ఆధారిస్తుంది అమ్మ అంటే ప్రేమను పంచుతుంది.సమస్యలు ఉన్నాయంటే జిల్లా సమస్యలను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే అడుగులు వేస్తుంది.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా నియోజకవర్గ ఎమ్మెల్యే కోవ లక్ష్మ హైదరాబాదులోని ప్రగతిభవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ నామకరణం చేసినప్పటికీ కళాశాల వద్ద బోర్డు ఏర్పాటు చేయలేదని అన్నారు.కళాశాలకు సంబంధించిన వెబ్ సైట్ లోను కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు నమోదు చేయాలని కోరారు. దీంతోపాటు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బట్టి విక్రమార్కను



కోరినట్లు ఎమ్మెల్యే కోవ లక్ష్మ పేర్కొన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనుమండ్ల జగదీష్ తదితరులు ఉన్నారు.


# కేంద్ర శ్రామిక మంత్రి మనసుఖ్ మాండవియా ను కలిసిన బీఎంఎస్ ప్రతినిధి బృందం

**మంచిర్యాల, :** భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం న్యూ ఢిల్లీలో కేంద్ర శ్రమ, ఉపాధి మంత్రి డాక్టర్ మనసుఖ్ మాండవియా ను కలిశారు ., శ్రామికులతో సంబంధం ఉన్న జాతీయ ప్రాధాన్యత గల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై ఒక నివేదిక ను (మేమోరాండం) వారు కేంద్ర శ్రామిక మంత్రికి సమర్పించారు . బీఎంఎస్ ప్రస్తావించిన అంశాలపై కేంద్ర మంత్రి సానుకూల వైఖరి ప్రదర్శించి, త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ప్రతినిధి బృందానికి బీఎంఎస్ మహాసభా కార్యదర్శి రవీంద్ర హిమ్‌తే నాయకత్వం వహించారు. వివరాలను ప్రధాన కార్యదర్శి రవీంద్ర హిమ్‌తే తెలిపారు . బీఎంఎస్ తమ నివేదికలో ప్రధానంగా కేంద్ర మంత్రి కి ఇచ్చిన డిమాండ్ల వివరాలు ఇలా ఉన్నాయి . ఈపీఎఫ్ , ఈఎస్ఐ వేతన పరిమితిని పెంచాలని – కనీస పెన్షన్ మొత్తాన్ని ఒక వెయ్యి నుంఛి గణనీయంగా పెంచాలని – భారత శ్రమ సదస్సు ( ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్) ను త్వరగా నిర్వహించాలన్నారు .అలాగే బోనస్ లెక్కింపు పరిమితిని పెంచాలని, గ్రాట్యుటీ అర్హతను ప్రస్తుతం ఉన్న 15 రోజుల నుంఛి 30 రోజులుగా పెంచాలన్నారు .– అన్ని పథక కార్మికుల వేతనాలు మరియు ప్రోత్సాహక మొత్తాలను పెంచాలన్నారు .బీఎంఎస్ ప్రతినిధి బృందం ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల దయనీయ స్థితిని విపులంగా కేంద్ర మంత్రికి వివరించారు . అలాగే ఐటీసీఎల్, ప్రైవేటు టెలికాం సంస్థలు, రాష్ట్ర విద్యుత్ బోర్డులు, ఈఎస్ఐసీ, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, కుడాంకులం అణు ప్రాజెక్టు వంటి సంస్థలలో ఉన్న సమస్యలను ప్రతినిధి బృందం ప్రత్యేకంగా ప్రస్తావించింది. బీఎంఎస్ ప్రభుత్వం దగ్గర కాంట్రాక్ట్ లేబర్ (రెగ్యులేషన్ అండ్ అబోలిషన్) చట్టం, 1970లోని సెక్షన్ 25(2)(5)(ఏ )ని కఠినంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఆ చట్టంలో పేర్కొన్నది ఏమిటంటే "కాంట్రాక్ట్ కార్మికుడికి అదే సంస్థలో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగికి ఇచ్చే వేతనాలతో సమానమైన వేతనాలు ఇవ్వాలి." కార్మికుల హక్కులపై దుర్వినియోగం , వేధింపులు చేస్తున్న కాంట్రాక్టర్లు, ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ రవాణా రంగంలోని అన్ని రకాల డ్రైవర్ల కోసం ఒక సంక్షమ బోర్డు ఏర్పాటు చేయాలని కూడా ప్రతినిధి బృందం కోరింది. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఐపిఓ అంశంపై, శ్రమ మంత్రి ఆర్థిక మంత్రితో చర్చించి తక్షణ పరిష్కారం కోసం హామీ ఇచ్చారు. ఈ ప్రతినిధి బృందంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ సురేంద్రకుమార్ పాండే, జాతీయ ఆర్గనైజషన్ సెక్రటరీ బి. సురేంద్రన్, జాతీయ సెక్రటరీ గిరీష్ ఆర్య , రామనాథ్ గణేశే, అలాగే ప్రాంతీయ సంస్థాగత సెక్రటరీ అనుపమ్ లు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి అన్ని అంశాలను శ్రద్ధగా విని, వాటి ప్రభావాలపై చర్చించి, ప్రభుత్వం ఈ డిమాండ్లపై గంభీరంగా ఆలోచించి త్వరలో సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని హామీ ఇచ్చారని బీఎంఎస్ మహాసభా కార్యదర్శి రవీంద్ర హిమ్‌తే తెలిపారు .



# పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్ మెంట్ (పోష్)– 2013 చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీల ప్రతినిధులు కవిత, శివ కీర్తి లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళ ఉద్యోగులతో పోష్ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నివారణ, పరిష్కారంపై తెలుసుకోవాలని, మహిళల సంక్షమం కొరకు ఈ చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. జిల్లాలో స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు తాము పని చేసే ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఈ కమిటీలను సంప్రదించవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో స్థానిక ఫిర్యాదుల కమిటీ కొనసాగుతుందని, కనీసం 10 మంది పని చేసే జిల్లా శాఖ కార్యాలయాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేసి జిల్లా సంక్షమ శాఖ కార్యాలయానికి వివరాలు తెలియజేసినట్లయితే ఆన్ లైన్ షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని,జిల్లాలో ఇప్పటివరకు 47 అంతర్గత ఫిర్యాదుల కమిటీలు కొనసాగుతున్నాయని తెలిపారు.



# రెసిడెన్షియల్ విద్యాలయాలు స్థాపిస్తే అనేక విద్యార్థులకు ఉపయోగకరం

**ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలో మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ కోరారు.బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యారంగ సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా మండలంలోని వివిధ విద్యాలయాలను ఆయన సందర్శించి అక్కడ విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నమన్నారు. ఆయన మాట్లాడుతూ..కెరమెరి చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కువ ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులే అధికంగా ఉన్నారని రెసిడెన్షియల్ విద్యాలయాలు స్థాపిస్తే వేలాదిమంది విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అదే విధంగా విద్యార్థులు ఇంటర్ పూర్తయిన తర్వాత ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక అక్కడే చదువు మానేసి పరిస్థితి ఉందని చాలా మట్టుకు విద్యార్థులు ఇంటర్ తర్వాత డ్రాపవుట్స్ అవుతున్నారని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల ఉన్న మండలాల విద్యార్థులకు ఉన్నత చదువు చదువుకునే అవకాశం ఉందని ఆకాంక్షించారు. మండలంలోని విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తీవ్రంగా నీటి సమస్య ఉందని ఇంటర్ విద్యాలయాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు.బీసీ యువజన సంఘం నాయకులు అంజన్న, తిరుపతి,జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంధుల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**

**మంచిర్యాల** అంధుల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో బుధవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలకు జిల్లా సంక్షమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, జిల్లా మైనారిటీ సంక్షమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని, తన చిన్నతనంలోనే చూపును కోల్పోయి 17 సంవత్సరాల వయసులోనే తాను చదివిన పాఠశాలలో ప్రొఫెసర్ గా నియమించబడ్డాడని తెలిపారు. అంధుల తేలికగా చదివి, రాయగలిగే లిపి తయారు చేయడం కోసం అహర్నిశలు కృషి చేశాడని, చార్లెస్ బార్బియర్ తయారు చేసిన 12 చుక్కలను 6 చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో పేర్చుతూ అక్షరాలు, పదాలు, అంకెలు, సంగీత చిహ్నాలను రూపొందించాడని, విప్లవత్మకమైన మార్పుతో 6 చుక్కలతో 250 గుర్తులు రూపొందించాడని, ప్రపంచవ్యాప్తంగా బ్రెయిలీ లిపి కి గుర్తింపు వచ్చిందని తెలిపారు. దేశంలో బ్రెయిలీ గౌరవార్థం 2 రూపాయల నాణాన్ని అతని బొమ్మతో విడుదల చేసిందని, ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు తమ దేశపు కరెన్సీపై లూయిస్ బ్రెయిలీ బొమ్మను ముద్రించి విడుదల కేసి గౌరవించాయని తెలిపారు.

# యత్రి బ్యాంకు నుంచి ప్రమాదభీమా చెక్కు పంపిణీ

**మృతుడి ఖాతాదారుడి భార్యకు రూ.లక్ష అందజేత**

**మంచిర్యాల, జనవరి 7 (క్రైమ్ మిర్రర్):** గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, మంచిర్యాల శాఖకు చెందిన ఖాతాదారు దొరిశెట్టి రాజయ్య ప్రమాదవశాత్తు మృతి చెందగా, ఆయన పేరిట గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాకు అనుబంధంగా ఉన్న ప్రమాదభీమా సౌకర్యం ద్వారా ఆయన భార్య దొరిశెట్టి అరుణ కి రూ.1 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ చెక్కును శ్రీరాంపూర్ ఎస్సై మేకల సంతోష్ చేతుల మీదుగా మృతుడి భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్యాంకు బ్రాంచి మేనేజర్ కేలేటి ప్రవీణ్, జూనియర్ ఆఫీసర్ ఎల్లందుల శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు ప్రతినిధులు మాట్లాడుతూ రైతులకు 10.50 శాతం ప్రీమియం చొప్పున వ్యవసాయ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. అలాగే మంచిర్యాల పరిసర గ్రామాలలో బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించడం ద్వారా పెన్షనర్లు, ఇతర ఖాతాదారులు సులభంగా బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించుకునేలా చేసినందుకు ప్రశంసలు వ్యక్తమయ్యాయి. అనంతరం బ్రాంచి మేనేజర్ కేలేటి ప్రవీణ్ మాట్లాడుతూ, 24 గంటలపాటు ఏటీఎంలలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా మంచిర్యాలతో పాటు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీర్చుతున్నామని తెలిపారు. అలాగే బంగారు ఆభరణాలపై




గ్రాముకు గరిష్ఠంగా రూ.8,600 వరకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నామని అన్నారు. సేవింగ్ ఖాతాల ప్రారంభానికి అవసరమైన ఫోటోలు, జిరాక్స్‌లను బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు,వ్యాపార వృద్ధికి రుణాలు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కిసాన్ వికాస్ పత్రాలు, పోస్టాఫీస్ డిపాజిట్లపై కేవలం 0.83 పైసల వడ్డీతో (సుమారు 10 శాతం పీఏ రేటుకు) రుణ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సదుపాయాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ కోరారు.

## రూ15 లక్షలతో క్రిస్టియన్ స్మశాన వాటిక నిర్మాణం.. త్వరలోనే కమ్యూనిటీ హాల్: మంత్రి వివేక్ హామీ

**రామకృష్ణాపూర్ జనవరి 7 (క్రైమ్ మిర్రర్) :** మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఆర్కే-1 ప్రాంతంలో 15లక్షల డిఎం.ఎఫ్ టి నిధులతో చేపడుతున్న క్రిస్టియన్స్ స్మశాన వాటిక నిర్మాణ పనులకు కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మంత్రి భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో క్రైస్తవ సోదరులు తమకు ప్రత్యేక శ్మశాన వాటిక కావాలని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో సింగరేణి యాజమాన్యానికి పంపిన ప్రతిపాదనలు మూడుసార్లు తిరస్కరణకు గురయ్యాయని, అయితే పట్టువదలక కలెక్టర్, సింగరేణి ఉన్నతాధికారులతో చర్చించి ఎట్టకేలకు ఈ స్థలాన్ని కేటాయించేలా చేశామని ఆయన తెలిపారు.శ్మశాన వాటిక అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే 15 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు.ఈ నిర్మాణ పనులను రెండు నెలల వ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.స్థానిక క్రైస్తవ ప్రతినిధుల



విన్నపం మేరకు త్వరలోనే రామకృష్ణాపూర్‌లో ఒక అత్యాధునిక 'కమ్యూనిటీ హాల్ల నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీని కోసం అంచనాలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఆర్ నగర్ లో హిందూ స్మశాన వాటికకు భూమిపూజ

**రూ 90 లక్షలతో ఆధునిక సౌకర్యాలు: మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**రామకృష్ణాపూర్, జనవరి 07 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌ఆర్ నగర్ లో కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి బుధవారం నూతన హిందూ స్మశాన వాటిక నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇక్కడి ప్రజలు స్మశాన వాటిక లేక పడుతున్న ఇబ్బందులను తన దృష్టికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. ప్రాథమిక పనుల కోసం ఇప్పటికే 50 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.పనులు నాణ్యంగా, సకల సౌకర్యాలతో ఉండాలని, రిటైనింగ్ వాల్, విద్యుత్ సౌకర్యం కోసం అదనంగా మరో 40 లక్షల రూపాయలను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో మొత్తం 90 లక్షల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టు పూర్తి కానుంది.రెండు నెలల్లో అందుబాటులోకి.. వస్తుందని,చనిపోయిన వారికి గౌరవప్రదంగా వీడ్కోలు పలికేలా ఉండాలని మంత్రి పేర్కొన్నారు. ఈ స్మశాన వాటికలో మౌలిక వసతులైన నీటి సరఫరా, హైమాస్ట్ లైట్లు,నాణ్యమైన రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని మున్సిపల్



అధికారులను ఆదేశించారు. కేవలం రెండు నెలల కాల వ్యవధిలోనే పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు,కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## మందమర్రికి కొత్త ఆర్టీసీ బస్సు మంత్రి వివేక్ చేతుల మీదుగా ప్రారంభం

**మందమర్రి జనవరి 7 (క్రైమ్ మిర్రర్) :** మందమర్రి,రామకృష్ణపూర్-వయా-మంచిర్యాల మధ్య ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడనుంది. మందమర్రి ఆర్టీసీ బస్టాండ్‌లో నూతనంగా ప్రవేశపెట్టిన షెడ్యూల్ ఆర్టీసీ బస్సును కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు సురక్షతమైన, ప్రజా రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామాలు,పట్టణాలను అనుసంధానిస్తూ ఆర్టీసీ సేవలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఈ నూతన బస్ సేవతో మందమర్రి, రామకృష్ణపూర్ ప్రాంతాల ప్రజలకు జిల్లా కేంద్రం మంచిర్యాల చేరుకోవడం సులభమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా రవాణా సౌకర్యాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన బస్ ప్రారంభంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

## నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి గొల్లూరి అంజయ్య.

**రాజాపేట, జనవరి 07(క్రైమ్ మిర్రర్):** ఆలేరు నియోజికవర్గం, రాజాపేట మండలం, తన సొంత గ్రామమైన బొందుగుల లో నూతన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన గ్రామ సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య ని,ఉపసర్పంచ్ ఆబిద్ ని పార్టీలకు అతీతంగా ఎన్నికైన వార్డు సభ్యులకు నోరు తీపి చేస్తూ, అందరిని సన్మానించారు స్టాండింగ్ కౌన్సిల్ మాజీ సభ్యులు ఒజిహెచ్ఎంసి ఉప్పల్ నియోజికవర్గం జిహెచ్ఎంసి మీర్పేట్- హౌసింగ్ బోర్డు 4వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ,మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్,మండల జలసాధనా సమితి అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్,మాజీ మార్కెట్ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మాజీ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ నాగరాజు , గ్రామస్తులు సిద్దులు,విప్ప వెంకన్న, స్వామి,అశోక్, గ్రామ పంచాయతీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు..!





# మైనంపల్లి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు షూస్ పంపిణీ చేసిన జీడి సంపత్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజిగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పుట్టినరోజు వేడుకల లో భాగంగా బుధవారం మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు షూస్, సాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని,ఉపాధ్యాయుల మధ్య మైనంపల్లి హనుమంతరావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ఉపాధ్యాయులు,పలువురు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న జీడి సంపత్ గౌడ్ ను మైనంపల్లి అభినందించారు. గురువారం పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జీడి సంపత్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఇంచార్జీ లక్ష్మ కాంత్ రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్,గుండా నిరంజన్,సీనియర్ నాయకులు జీడి సత్యనారాయణ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్జీత్ గౌడ్, కొండా గౌడ్, భాస్కర్, మహేందర్ గౌడ్,రవీంద్ర రెడ్డి,శంకర్,శ్రీకాంత్ ముదిరాజ్, కుమార్, పార్థసారథి,నగేష్ గౌడ్,శారద, నాజియా,భూదేవి, లక్ష్మ,చీటి, శ్రీశైలం ముదిరాజ్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాలు ఆత్మకూరు(ఎం) జిపిఉపాలో ప్రారంభం

**ప్రారంభించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం)మండల కార్యక్రమం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో తెలంగాణ సాయుధ పోరాట నాయకులు డాక్టర్ ఆరుట్ల కమలాదేవి – రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాలు 2025–2026 ప్రారంభించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు,ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మ మరియు ఆరుట్ల కుటుంబ సభ్యులైన ఆరుట్ల శుశీల దేవి, శ్రీకాంత్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మర మఠాన్ని అభివృద్ధి చేయాలి – కుమ్మర సంఘం నాయకులు..





**ఆలేరు, జనవరి 07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శాలివాహన కుమ్మర మఠం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ లేనటువంటి కొలనుపాక గ్రామంలో 22 కులాలకు 22 మఠాలు ఉన్నాయి అందులో కుమ్మర మఠం ఒకటి ఈ మఠం శిథిలావస్థకు చేరింది. ప్రభుత్వం మఠాలను అభివృద్ధి చేసి నేటి తరానికి అందించాలని వారు పిలుపునిచ్చారు. కుమ్మర కుల బాంధవులందరికీ మీకు తోచిన సాయాన్ని అందించి మన మఠం అభివృద్ధికై కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్, మండల గౌరవ అధ్యక్షుడు గంగాధరి ఇస్తారి, కుమ్మర సంఘం ఆలేర్ మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్, అసోసియేట్ అధ్యక్షుడు కొరుటూరి బాల్ రాజు, కొరటూరి బిక్షపతి, తెరల నరసింహులు, రాజకీయ విభాగం కొరటూరి సతీష్, యువత విభాగం తాడూరి భాస్కర్,గంగాధరి సత్తయ్య, ఆలేరు టౌన్ అధ్యక్షుడు కొరుటూరి ఉపేందర్, గ్రామ శాఖల అధ్యక్షులు తేరాల సిద్ధులు, కొడెపాక నాగరాజు, కట్కూరి రవి, కోరుటూరి సిద్ధులు, గంగాధరి శ్రీనివాస్, నిడిగొండ ఆంజనేయులు, తాడూరి లక్ష్మయ్య, తేరాల ఇస్తారి, కొలనుపాక గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు.

# "బీసీ సబ్ ప్లాను అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్.

**ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వినతుల వెల్లువ**

**పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్, కార్యదర్శులు, రమేష్ నాయక్ నగేష్**



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 07:** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన "బీసీ సబ్ ప్లాను అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా బుధవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశానుసారం తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల కేంద్రాలలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే వారికి ప్రత్యేక బడ్జెట్ మరియు చట్టపరమైన రక్షణ అవసరమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలంగా విశ్వసిస్తోంది. ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న సబ్ ప్లాన్ తరహాలోనే, బీసీల కోసం కూడా ప్రత్యేక సబ్ ప్లాను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆ పార్టీ తరపున పలు డిమాండ్లను అధికారులకు ఫిర్యాదు ద్వార తెలిపింది. తెలంగాణ ఏర్పడ్డ నాటి నుండి ఇప్పటి వరకు బీసీల కోసం బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయకుండా ఈ ప్రభుత్వాలు మిగుల్చుకున్నాయి. వాటి లెక్కలు క్లుప్తంగా వినతి పత్రం లో పొందు పరిచింది. 2014 – 2024 వరకు బడ్జెట్లో బీసీలకు కేటాయింపులు, ఖర్చులు, మిగులు వివరాలు బడ్జెట్ కేటాయింపులు వంటి అంశాలను వినతి పత్రం లో పొందు పరిచారు. రాష్ట్ర బడ్జెట్లో బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కేటాయించిన నిధులు పక్కదారి పట్టకుండా, ఆర్థిక సంవత్సరం ముగిసినా ఆ నిధులు బీసీల కోసమే వినియోగించేలా సబ్ ప్లాను చట్టబద్ధత కల్పించాలన్నారు. బీసీ విద్యార్థుల కోసం ప్రతి మండలంలో బహుజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విదేశీ విద్యానిధి పథకాన్ని మరింత సరళతరం చేయాలన్నారు నిరుద్యోగ బీసీ యువతకు మరియు కుల వృత్తుల వారికి ఎటువంటి షరతులు లేకుండా సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వం చేసిన సమగ్ర కుల గణన నివేదికను బయటపెట్టాలని అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తున్నది ఏమిటంటే, కేవలం నినాదాలతో కాకుండా, నిధులతో కూడిన చట్టబద్ధమైన సబ్ ప్లాన్ ద్వారానే బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని గుర్తుచేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులకు పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, మెదక్ సిద్దిపేట జిల్లాలో వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్, కార్యదర్శి రమేష్ యాదవ్, బస్వపురం నగేష్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, మెదక్ జిల్లా అధ్యక్షుడు ఇమామ్ పురం యాదగిరి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తుప్పతి భిక్షపతి ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ నూతన కమిషనర్ కలిసిన చంద్రారెడ్డి

**కూకట్ పల్లి, జనవరి 07 (క్రైమ్ మిర్రర్) :** ఆల్విన్ కాలనీ నూతన కమిషనర్ గా నియమితులైన చాముండేశ్వరిని బుధవారం కుకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు మొగుళ్ల కనకా రెడ్డి పాల్గొన్నారు.





## కాంగ్రెస్ నాయకులు పిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజ్గిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పుట్టినరోజు ఈ నెల 10 తారీకు సందర్భంగా వినాయక నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం సంతోష్ మాత చౌరస్తాలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో కంటి పరీక్ష, దంత పరీక్షలు, కిడ్నీ పరీక్షలు, గుండె పరీక్షలు మొత్తం బాడీ చెకప్ చేసినట్లు నిర్వాహకులు పిట్ల శ్రీను తెలిపారు. కంటి పరీక్ష నిర్వహించిన 250 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు మహిళా సోదరీమణులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ లో కాషాయం జెండా ఎగరడం ఖాయం..

**బిజెపి సీనియర్ నాయకులు గోపాల్ రావు..**



**కూకట్ పల్లి, జనవరి 07 (క్రైమ్ మిర్రర్) :** గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గ్రేటర్ హైదరాబాద్ గడ్డపై బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి సీనియర్ నాయకులు అల్లాపురం గోపాల్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి పనులు,దేశ రక్షణకై చేపడుతున్న కార్యక్రమాలు రామాలయ నిర్మాణం,ఉగ్రవాదంపై ఉక్కు పాదం ఆపరేషన్ సింధూర్,మన తెలంగాణ రాష్ట్రం కు పసుపుబోర్డు తదితర అంశాలపై ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వంపై పూర్తిగా నమ్మకంతో ఉన్నారని గోపాల్ రావు పేర్కొన్నారు.రాష్ట్రంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామ్ చందర్ రావు నాయకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సీఎం.రవికుమార్ యాదవ్,రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అత్యధిక కార్పోరేటర్ స్థానాలు విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యంగా వెంకటేశ్వర నగర్ డివిజన్,వివేకానంద నగర్ డివిజన్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించి బిజెపి అధిష్టానానికి బహుమతిగా ఇస్తామని గోపాల్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కే.వేణు,కనకయ్య,శ్రీనివాస్,డి.రేణుక భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో దొంగతనాల నివారణకు ప్రత్యేక కార్యచరణ





- తరచూ దొంగతనాలకు పాల్పడుతూ, అలవాటైన నేరస్తులకు హెచ్చరిక
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో తరచూ దొంగతనాలు, చోరీలు, చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీలు, ఇళ్లలో చోరీలు వంటి నేరాలకు పాల్పడుతున్న, వాటికి అలవాటైన నేరస్తులపై, జిల్లా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించనున్నట్లు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లాలో గతంలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులందరినీ, జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో హాజరు పరచి, కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి, నేరాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో, నేరాలను మానుకొని, సమాజంలో గౌరవ ప్రదమైన, చట్టబద్ధమైన జీవితం గడపాలని వారికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో నేరాలకు అలవాటుపడిన వ్యక్తుల కదలికలపై పోలీస్ శాఖ ఇప్పటికే, ప్రత్యేక నిఘా బృందాలు, నైట్ పెట్రోలింగ్ టీములు, సీసీటీవీ నిఘా వ్యవస్థల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తరచూ నేరాలకు పాల్పడుతున్న నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, అనుమానితులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. తరచూ నేరాలకు పాల్పడుతున్న నిందితులు, తమ ప్రవర్తనను వెంటనే మార్చుకోకపోతే, ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (పీడీ యాక్ట్), రౌడీషీట్లు, బైండోవర్ కేసులు, కఠిన చట్టాల కింద అరెస్ట్ లు, రిమాండ్ వంటి చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కఠినంగా హెచ్చరించారు. ప్రజల ఆస్తి, ప్రాణ భద్రతలకు ముప్పుగా మారే నేరస్తులను, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అలాగే, దొంగతనాలకు పాల్పడే ముఠాలు, తిరుగుబాటు నేరస్తులు, అంతర్రాష్ట్ర నేరస్తులపై, ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి, వారి నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, పొరుగువారితో సమన్వయం ఉంచాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు కానీ ఘటనలు కనిపిస్తే డయల్ 100 లేదా, సమీప పోలీస్ స్టేషన్‌కు వెంటనే సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నేరాలపై జీరో టాలరెన్స్ విధానంతో పని చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. దొంగతనాలకు పాల్పడుతున్న వారు సత్ప్రవర్తనతో నేరాలను మానుకొని, ఉపాధి మార్గాల వైపు అడుగులు వేయాలని, అలాంటి వారికి పోలీస్ శాఖ తరపున అవసరమైన సహాయఉసహకారాలు, అందించేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ స్పష్టం చేశారు.

# క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో నూతన టవర్ వాగన్ వాహనం ప్రారంభం



**మున్సిపల్ సేవలకు మరింత బలం: మంత్రి వివేక్ వెంకటస్వామి**

**క్యాతన్‌పల్లి, జనవరి 7: (క్రైమ్ మిర్రర్) :** క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ సేవలను మరింత మెరుగుపర్చే దిశగా నూతనంగా ఏర్పాటు చేసిన టవర్ వాగన్ వాహనాన్ని కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ తో కలిసి బుధవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో వీధి దీపాల సమస్య ఉందని, నా దృష్టికి తీసుకొచ్చారని,, దీంతో 40 లక్షల వ్యయంతో కొత్తగా విద్యుత్ టవర్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏ ఒక్క వీధి కూడా చీకటిలో ఉండకూడదని ప్రతిరోజు లైటింగ్ సిస్టమును పర్యవేక్షించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజల కనీస అవసరాలైన నీరు ,విద్యుత్ రోడ్ల వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి వివేక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డ్‌పై ఘాతుకం: భయపెట్టి కొట్టి, నగదు, ఫోన్ దోపిడీ



**బాలానగర్, జనవరి 07 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దోపిడీకి పాల్పడిన ఒక ఆటో డ్రైవర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బాలానగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ (డీఐ) సక్రమ్ తెలిపారు. వృద్ధుడైన సెక్యూరిటీ గార్డును భయపెట్టి, తీవ్రంగా కొట్టి అతడి వద్ద ఉన్న వస్తువులను దోచుకున్నట్లు ఆయన వివరించారు. ఈ నెల 6వ తేదీన బాలానగర్, గౌతమ్ నగర్‌కు చెందిన రచ్చన్న (60) అనే సెక్యూరిటీ గార్డు, మంగళవారం ఉదయం నర్సాపూర్ చౌరస్తా నుంచి సనత్ నగర్ రైల్వేస్టేషన్‌కు వెళ్లడానికి ఆటో ఎక్కారు. ఈ సమయంలో, సోమల మల్లికార్జున్ అనే ఆటో డ్రైవర్ అతడిని తన ఆటోలో ఎక్కించుకున్నాడు. బాలానగర్ పరిధిలోని వరుణ్ మోటార్స్ సమీపంలో నిర్మానుష్య ప్రాంతంలోకి వెళ్లగానే, నిందితుడైన ఆటో డ్రైవర్ ఒక్కసారిగా ఆటోను ఆపాడు. రచ్చన్నను భయభ్రాంతులకు గురిచేసి, అతడి వద్ద ఉన్న రూ. 300 నగదు, సెల్ ఫోన్‌ను బలవంతంగా లాక్కున్నాడు. అడ్డుకోబోయిన రచ్చన్నను అత్యంత క్రూరంగా కొట్టడంతో అతడికి తీవ్ర రక్తస్రావమైంది. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. దీంతో బాధితుడు రచ్చన్న బాలానగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక ఆధారాల సహాయంతో ఆటో డ్రైవర్ సోమల మల్లికార్జున్‌ను బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అతడిని అరెస్టు చేసి, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు డీఐ సక్రమ్ తెలిపారు.

# ఆర్టీసీ బస్సులో మహిళ బ్యాగులో నుంచి 8 తులాల బంగారం మాయం

**హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మహిళ**

**కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**ఎల్బీనగర్ జనవరి 7,(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణానికి చెందిన లేనకముల రణమ్మ అనే మహిళ తన కుమారుడు అశ్విన్ కుమార్ (ఎల్బీనగర్) వద్దకు సోమవారం నాడు వచ్చింది. తిరిగి మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు ఎల్బీనగర్లో చౌటుప్పల్ వెళ్లడానికి బస్సు ఎక్కింది. రణమ్మ తన కుమారుని దగ్గరికి వచ్చేటప్పుడు బంగారు నగలు నాలుగు తులాల కంకణాలు, రెండు తులాల బంగారు చైన్, రెండు ఉంగులు మరియు కొంత విడి బంగారం తెచ్చుకున్నది. తిరిగి చౌటుప్పల్ వెళ్లేటప్పుడు కూడా తాను తెచ్చుకున్న బంగారాన్ని తన బ్యాగులో వేసుకొని హయత్ నగర్ దగ్గరకు వెళ్ళగానే తన బ్యాగు చూసుకోగా తన బ్యాగు ఓపెన్ చేసి ఉన్నది అని గమనించి బ్యాగులో చూస్తే బంగారం కనిపించకపోవడంతో లబోదిబోమని హయత్ నగర్ లో దిగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాము అని హయత్ నగర్ పోలీసులు తెలిపారు.

# వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితర ప్రముఖులతో కలిసి ఖమ్మం బీఆర్ఎస్ సభకు హాజరు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ సర్కార్ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని, అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు జరిగినా బీఆర్ఎస్ 100 సీట్లలో ఘన విజయం సాధించడం తథ్యమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పనతో పాటు 56 హామీలిచ్చి,ప్రజలకు అలవికాని 432 వాగ్దానాలు చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఖమ్మం తెలంగాణ భవన్ లో బుధవారం జరిగిన సభలో ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో గెలిచిన సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డ్ సభ్యుల సన్మానసభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రులు ప్రజల సంక్షేమం, అభివృద్ధిని విస్మరించి కేవలం శంకుస్థాపనలకే పరిమితమయ్యారని విమర్శించారు.రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో తెలంగాణ అన్ని విధాలా అభివృద్ధి చెందిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.సీతారామ,భక్త రామదాసు నీటి పారుదల ప్రాజెక్టులతో ఖమ్మం జిల్లా ఆకుపచ్చగా సస్యశ్యామలంగా మారిందని వివరించారు.మున్నేరు ద్వారా ఈ ప్రభుత్వం గార్ల, బయ్యారం మండలాలకు నీళ్లిచ్చే కార్యాచరణ చేపట్టనట్లయితే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ప్రజల ఆకాంక్షను నెరవేర్చుతామని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.బీసీ బిడ్డనైన తనను ఊహించని విధంగా కేసీఆర్ పెద్దల సభ రాజ్యసభకు పంపారని,రెండవ సారి కూడా అవకాశమిచ్చారని వద్దిరాజు చెప్పారు.జిల్లా అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోని ముగ్గురు చిల్లరమల్లర రాజకీయాలకు ఒడగట్టి కార్పొరేటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.కార్పొరేటర్లకు బీఆర్ఎస్ పునర్జన్మ ఇస్తే ఈ విధంగా పార్టీని వీడి వెళ్లడం క్షమించరానిదన్నారు. జిల్లాలోని పంచాయతీల్లో 40 శాతానికి పైగా బీఆర్ఎస్ గెల్చుకుని సత్తా చాటిందని,ఇక ముందు జరిగే అన్ని ఘన విజయం సాధిస్తామని,కాంగ్రెస్ భూస్థాపితం కాక తప్పదని ఎంపీ రవిచంద్ర ధీమాగా చెప్పారు.ఖమ్మం జిల్లాలో ప్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు ప్రజలు ఘన స్వాగతం పలికారని, మీటింగ్ ప్రభంజనం మాదిరిగా స్వచ్ఛందంగా తరలి వచ్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీఆర్ఎస్ పట్ల ప్రజలలో రోజురోజుకూ ఆదరణ పెరుగుతున్నదని చెప్పడానికి కేటీఆర్ జిల్లా పర్యటనయే ప్రబల నిదర్శనమని,అసెంబ్లీకి ఇప్పుడు ఎన్నికలు వచ్చినా కూడా కేసీఆర్ నాయకత్వాన 100 సీట్లలో ఘన విజయం సాధించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# తెలంగాణ పల్లెల అభివృద్ధి దేశానికి ఆదర్శం

**గ్రామపంచాయతీల అభివృద్ధికి సొంత ఆదాయ వనరులు కీలకం**

**తాజా మాజీ సర్పంచులకు ఎన్ఐఆర్డి ప్రతినిధులు, ఉత్తర్ ప్రదేశ్ అధికారుల ప్రశంసలు**

**-రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మ నరసింహ్మా రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** గ్రామపంచాయతీల అభివృద్ధి సొంత ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మ నర్సింహ్మ రెడ్డి అన్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో వికాస్ ఆడిటోరియంలో ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పంచాయతీరాజ్ సీనియర్ అధికారులతో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ లో లక్ష్మ నర్సింహ్మ రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా గ్రామపంచాయతీకి ఉన్న వివిధ అధికారాలు, వినియోగాల గురించి వివరించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ద్వారా సొంత ఆదాయ వనరుల పెంపులో భాగంగా ఇంటి పన్ను, వినోదపు పన్ను,వారాంతపు సంత,వృత్తి వ్యాపార లైసెన్సుల మంజూరి ద్వారా వచ్చే వివిధ ఆదాయ వనరుల వివరాలు మరియు పన్నుల వసూలుకు తీసుకున్న జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన 40 మంది అధికారులు మరియు కన్సల్టెంట్లు పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో పాటు సొంత ఆదాయ వనరుల కూర్పు కూడా చాలా ముఖ్యమని తెలిపినట్లు అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీల అభివృద్ధి పాలకవర్గం సమిష్టి కృషి మరియు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణలో తాజా మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తదనుగుణంగానే రాష్ట్రానికి ఎన్నో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందాయని తెలిపారు.తాజా మాజీ సర్పంచుల పనితీరును ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర అధికారులు ప్రశంశించినట్లు, తెలంగాణ గ్రామాలలో జరిగిన అభివృద్ధి దేశానికి రోల్ మోడల్ అని కితాబునిచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ప్రొఫెసర్లు దిలీప్ కుమార్ పాల్, అంజన్ కుమార్ బాంజియా,రాజేందర్ ఉత్తర్ ప్రదేశ్ అధికారులు అభిషేక్ గుప్తా,సంజయ్ సింగ్,డింపుల్ కౌర్,అభినవ్ ఒఝా తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.



# ఉప్పలపాడులో మొదటి గ్రామ సభ అభివృద్ధి పనులకు తీర్మానం



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపాడు గ్రామంలో సర్పంచ్ చిన్నం బీరప్ప ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద బుధవారం రోజున తన పాలకవర్గంతో పాటు గ్రామ ప్రజలు మాజీ సర్పంచులు గ్రామ యువకులు మహిళలతో పాటు గ్రామపంచాయతీ వద్ద గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరియాల స్వరాజ్యలక్ష్మి గుప్తా, వార్డు మెంబర్లు ఆకుల పావని, గంధమాల అయోధ్య,గంగాపురం పరమేష్,తీగల స్వప్న,రామ్ పాక, లోడే సునీత నరసయ్య,చిన్నం శ్రీనివాస్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కారోబారు కడకంచి ఆంజనేయులు, మాజీ సర్పంచులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# మృతురాలు బాలమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో పోతుగంటి బాలమ్మ అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఆత్మకూరు(ఎం) మండలం కుమ్మరి సంఘం అధ్యక్షుడు పూలమాలవేసి వారి కుటుంబానికి రేహా శ్రీ ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గోవర్ధన్ 1000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరుకుడు బిందెల అంజయ్య, మండల సభ్యుడు కొత్తపెల్లి కృష్ణమూర్తి,పల్లెపహాడ్ కుమ్మరి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి శంకరయ్య,కొత్తపల్లి యాదగిరి, కొత్తపల్లి మల్లయ్య,పెద్ద కుమ్మరి కొత్తపల్లి కృష్ణమూర్తి,కొత్తపల్లి మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య వారోత్సవాలు సందర్భంగా గ్రామ సభ

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో మంగళవారం రోజున గ్రామసభ మరియు పారిశుద్ధ్య వారోత్సవాలు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్,గ్రామ వార్డ్ మెంబర్స్,గ్రామస్థాయి నాయకులు,గ్రామ పెద్దలు చిన్నలు,తదితరులు పాల్గొన్నారు.





# నర్సరీ పనులు ప్రారంభించిన సర్పంచు ఎల్లారెడ్డి

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోదుగుకుంట గ్రామంలో బుధవారం రోజున నర్సరీ పనులను స్టార్ట్ చేసిన సర్పంచ్ మామిడి ఎల్లారెడ్డి,ఉప సర్పంచు, వార్డు సభ్యులు,ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్,టీఏ డి శ్రీశైలం,పంచాయతీ కార్యదర్శి స్వామి,సీనియర్ మేట్ మామిడి అపర్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పారుపల్లిలో పారిశుద్ధ్య వారోత్సవాల కార్యక్రమ గ్రామసభ

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో సర్పంచ్ దయ్యాల మాధవి శ్రీనివాస్ అధ్యక్షతన పారిశుద్ధ్య వారోత్సవాల సందర్భంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పృధ్వీకుమార్, ఉపసర్పంచ్ తవిటి మల్లారెడ్డి, వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.





# అభివృద్ధి పథంలో..అంబట్ పల్లి...!!

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** జయ శంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకుంటున్న నేపథ్యంలో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బయో టాయిలెట్స్ నిర్మాణానికి నూతన సర్పంచ్ గుజ్జుల లావణ్య శంకర్ బుధవారం భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు అని, ఇకముందు జరిగే అభివృద్ధి కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా అభివృద్ధి మాత్రమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వున్నం బ్రహ్మయ్య గారిని పరామర్శించిన కేటీఆర్, కందాళ...



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** నేలకొండపల్లి దీ=ూ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య గారి మాతృమూర్తి కీ.శే అచ్చమ్మ గారు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా. ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు మరియు పాలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి గారు ఈరోజు బ్రహ్మయ్య గారి నివాసానికి విచ్చేసి, అచ్చమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# పుల్లాయిగూడెంలో మొదటి గ్రామ సభ



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో పుల్లాయిగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత మొదటి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామంలో మహిళ సంఘాలకు, గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికీ,ఊరిలో ఉన్న ప్రధాన సమస్యలపై చర్చించి పరిష్కారం దిశగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ నర్రమూల రామలింగయ్య యాదవ్,ఉప సర్పంచ్ తండ రమేష్,సెక్రటరీ శ్రీనివాస్,వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బతికుండగానే డెత్ సర్టిఫికెట్..చనిపోయాక రిజిస్ట్రేషన్.!

క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ఆమె ఓ అనాథ. ఆమె పేరున ఉన్న లక్షల విలువజేసే భూమిపై ఒకరి కన్ను పడింది. ఎలాగైనా ఆ భూమిని కాజేయాలని పన్నాగం పన్నాడు. ఆమె ఏడాది క్రితం చనిపోగా..పదేళ్ల క్రితమే చనిపోయినట్లు డెత్ సర్టిఫికెట్ సృష్టించాడు. ఆమె చనిపోయిన వెంటనే ఆ భూమిని ఆ వ్యక్తి తన పేరున మార్చుకున్నాడు. ఇతని అక్రమానికి రెవెన్యూ అధికారులు సైతం సలాం కొట్టారు. అసైన్డ్ భూమి హక్కుదారులు చనిపోతే.. దానిపై వారసులకు మాత్రమే హక్కు ఉంటుంది. ఇవేమీ పట్టించుకోకుండా తహశీల్దార్ గుడ్డిగా ఎలాంటి రక్త సంబంధం లేని వ్యక్తికి లక్షలు విలువ జేసే భూమిని కట్టబెట్టడం అందరినీ ఆశ్చర్య పరుస్తున్నది.వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నావంద్గి గ్రామంలో జరిగిన ఈ అక్రమంపై గ్రామస్తులు ఎంతోకాలంగా పోరాటం చేస్తూ వస్తుండగా.. రాజకీయ నేతలు దీన్ని తొక్కిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కలెక్టర్ స్పందించి దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**అక్రమంగా పట్టా..**

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలోని నావంద్గి గ్రామానికి చెందిన కమలమ్మ భర్త యాదయ్య పేరిట 1977లో సర్వే నంబర్ 6/17 లో ఒక ఎకరా 4 గుంటల అసైన్డ్ భూమి రికార్డులో నమోదై ఉంది. యాదయ్య 20 సంవత్సరాల క్రితం మృతి చెందడంతో, భార్య కమలమ్మ పేరిట విరాసత్ భూమిగా రిజిస్ట్రేషన్ చేశారు. భర్త మరణం అనంతరం కమలమ్మ ఒంటరి జీవితం గడుపుతూ 2024, జనవరిలో మండల కేంద్రంలోని ధర్మశాలలో మృతి చెందింది. ఎవరూ లేక.. అనాథ కావడంతో విషయం తెలుసుకున్న ఇరుగుపొరుగు వారు చందాలు వేసుకొని పారిశుధ్య కార్మికులతో అంత్యక్రియలు నిర్వహించారు. వృద్ధురాలి ఆస్తిపై ఎప్పటి నుంచో కన్నేసిన నావంద్గి గ్రామానికి చెందిన ప్రశాంత్ రెడ్డి ఆమె పేరుపై ఉన్న భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అప్పటి తహశీల్దార్ ఎలాంటి విచారణ జరపకుండా అనాథ వృద్ధురాలి పేరు మీద ఉన్న అసైన్డ్ భూమిని ప్రశాంత్ రెడ్డి పేరుపై రిజిస్ట్రేషన్ చేశారు. దీంతో స్థానికులు కొందరు అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. అయినా జిల్లా స్థాయి అధికారులు విచారణ చేయకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**విచారణ జరిపితే తేలనున్న నిజానిజాలు..**

వృద్ధురాలు కమలమ్మ మండల కేంద్రంలోని ధర్మశాలలో



ఒంటరిగా జీవనం కొనసాగిస్తూ జనవరి 2024లో మృతి చెందింది. అయితే ఆమె 2014లోనే మరణించినట్లు ధ్రువీకరణ పత్రం ఉంది. ఫోర్జరీ సంతకాలతో మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించినట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. దీనిపై నాటి పంచాయితీ కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్ స్పందించారు. 2014లో కమలమ్మ పేరు మీద ఎలాంటి మరణ ధ్రువీకరణ పత్రాన్ని ఇవ్వలేదని ఆయన చెబుతున్నారు. పంచాయతీ కార్యాలయంలోని జనన, మరణాల రికార్డులను పరిశీలిస్తే నిజానిజాలు బయటపడతాయని ఆయన పేర్కొన్నారు. తన సంతకం ఫోర్జరీ చేసిన వారిపై ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేస్తానని కార్యదర్శి తెలిపారు.

**అక్రమానికి అధికార పార్టీ అండదండలు..**

మృతి చెందిన కమలమ్మతో ఎలాంటి రక్త సంబంధం లేకున్నప్పటికీ ప్రశాంత్ రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంపై కొందరు స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేయడంతోపాటు కోర్టును సైతం ఆశ్రయించారు. దీంతో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తికి, బషీరాబాద్ పోలీసులకు సైతం న్యాయస్థానం నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. అయితే అధికారులు తనపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సదరు వ్యక్తి అధికార పార్టీకి చెందిన నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధిని ఆశ్రయించినట్లు సమాచారం. అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తి సైతం అధికార పార్టీకి చెందిన వారే కావడంతో అధికార పార్టీ నేత నుంచి అండదండలు పుష్కలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు నిజానిజాలను తేల్చి కాజేసిన అసైన్డ్ భూమిని స్వాధీనం చేసుకొని నిరుపేదలకు ఇంటి స్థలాల కోసం పంపిణీ చేయాలని స్థానిక ప్రజానీకం కోరుతున్నది.

## ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ కు షోకాజ్ నోటీస్



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి : పాఠశాల విధులకు అనధికారికంగా గైర్హాజరవుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంజయ్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్ కు బుధవారం షోకాజ్ నోటీస్ జారీ చేయాలని నాగర్ కర్నూల్ మండల విద్యాశాఖాధికారి భాస్కర్ రెడ్డిని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆదేశించారు. గత రెండు మాసాల క్రితం డిఈఓ తనిఖీ చేసిన సందర్భంలో ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ గైర్హాజర్ పై మెమోను జారీ చేయగా, బుధవారం మరోమారు ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంలోనూ పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు శేఖర్ అనధికారికంగా గైరహాజరైనందుకు శేఖర్ కు షోకాస్ నోటీస్ జారీ చేసి, రెండు రోజుల్లో వివరణ కోరాలని, ప్రధానోపాధ్యాయుడి వివరణ ఆధారంగా శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఈఓ భాస్కర్ రెడ్డిని డిఈవో ఆదేశించారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాఠశాలల విధి నిర్వహణలో అలసత్వం వహించిన ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని డిఇఓ ఈ సందర్భంగా హెచ్చరించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల ముఖ హాజరు వివరాలను డీఈవో పరిశీలించారు.

## పేరు బీసీలది... వాడకం ప్రభుత్వానిది.

క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలోని బీసీ వర్గాల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ నిధులను తక్షణం కేటాయించాలని కోరుతూ మండల బీసీ అధ్యక్షుడు బండారి బీరయ్య ఆధ్వర్యంలో బీసీ సంఘ నాయకులు ఒక వినతి పత్రం పెగడపల్లి తహసీల్దార్ కి సమర్పించారు.

ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం బీసీ వర్గాల సంక్షమానికి ప్రత్యేకంగా సబ్ ప్లాన్ నిధులు కేటాయించినట్లుగా ప్రకటించినప్పటికీ ఇప్పటికీ వాటి అమలు మందగించింది. గ్రామీణ ప్రాంతాల్లో బీసీ వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడం కోసం ఆ నిధులను పారదర్శకంగా వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల బీసీ అధ్యక్షుడు బండారి బీరయ్య మాట్లాడుతూ బీసీల ఆర్థిక, సామాజిక పురోగతికి ఈ నిధులు ఎంతో అవసరమని ప్రభుత్వం వెంటనే బీసీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారి బీరయ్య, గంగుల కొమురయ్య, చిన్నం తిరుపతి, కాదారి తిరుపతి, ఒరుగల రాజేశం, మందపల్లి అంజయ్య, ఎం.డి. జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పదవుల్లో సతులు..పవర్‌లో పతులు..

క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: దీంతో మహిళలు రాజకీయంగా పదవుల్లో ఉన్నా పాలనలో స్వతంత్రంగా వ్యవహరించలేక సతమతమవుతున్నారు. అటు ఎన్నుకున్న ప్రజలకు,కట్టుకున్న భర్తలకు మధ్య నలిగిపోతున్నారు.కేవలం ఇది మండలంలోనే అనుకుంటే పొరపాటు పడ్డట్లే జిల్లా అంతట ఇదే తంతు నడుస్తుంది.పలు పంచాయతీల్లో సర్పంచ్‌లు మహిళలు అయినా గ్రామాల్లో భర్తలే పెత్తనం చెలాయిస్తున్నారు.పంచాయతీలో పర్యటనలు, కార్యదర్శులకు, అంగన్‌వాడీ టీచర్లకు,ఏఎన్ఎంలకు గ్రామంలో ఏ పని అయినా మహిళ సర్పంచ్‌ల భర్తలు చెప్పిందే ప్రభుత్వ ఉద్యోగులు చేయాల్సిన పరిస్థితి ఉంది.వాస్తవానికి ఎన్నికైన సర్పంచ్ స్థానికంగా పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు ఆదేశాలు ఇవ్వాల్సి ఉండగా సర్పంచ్ భర్తలు చెప్పిందే కిందిస్థాయి ఉద్యోగుల చేయకతప్పడంలేదు.ఇప్పటికైనా స్థానిక సంస్థల పాలనలో ఎన్నికైన మహిళ ప్రజాప్రతినిధులు తమ విధుల నిర్వహణలో వారే పాల్గొనే అవకాశం కల్పిస్తేనే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉండదు.

## నాంపల్లి ని రెవెన్యూ డివిజన్ చేస్తా అని మాట ఇచ్చి మరిచిన ఎమ్మెల్యే

**బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్**

క్రైమ్ మిర్రర్ నాంపల్లి: పాత తాలూకా ఆయన నాంపల్లి మండల కేంద్రంనీ రెవెన్యూ డివిజన్ చేసి బస్ డిపో ఏర్పాటు చేయాలి అని బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్ అన్నాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో1982లో పూర్వ తాలూకా కేంద్రమైన నాంపల్లి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే నాంపల్లి రెవెన్యూ డివిజన్ చెయ్యాలని గతంలో నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో 27 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేసినప్పుడు మునుగోడు ఉప ఎన్నికలలో ప్రస్తుత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాంపల్లి ని రెవిన్యూ డివిజన్ గా చేస్తానని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడంతో సిగ్గుచేటు అని అన్నారు అన్ని అర్హతలు ఉన్న నాంపల్లి ని ప్రస్తుతం శాసనసభ సమావేశాలలో నాంపల్లి రెవిన్యూ డివిజన్ ప్రకటించి నాంపల్లి మండల ప్రజలకి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల మళ్లీ నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి తో మాట్లాడి ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు.

